క్లుప్తంగా

ప్రమాణస్వీకారానికి తరలివెళ్లిన నేతలు



ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

దెందులూరు : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా గంటా పద్మశ్రీ ప్రసాద్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి దెందులూరు మండలం నుంచి పార్టీ మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఏఎంసీ వైస్‌చైర్మన్ కాటి సుధాకర్, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలతతో పాటు అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు కార్లు, వాహనాల్లో ర్యాలీగా ఏలూరు తరలివెళ్లారు.


గోపన్నపాలెం హెచ్‌ఎంగా ప్రసాద్



ఏవీఎం ప్రసాద్, గోపన్నపాలెం హెచ్‌ఎం

దెందులూరు : గోపన్నపాలెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా ఏవీఎం ప్రసాద్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. పాలకొల్లులో ఇన్‌చార్జి ఎంఈఓగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై గోపన్నపాలెం హెచ్‌ఎంగా వచ్చారు. ప్రస్తుతం ఎఫ్‌ఏసీ హెచ్‌ఎంగా పనిచేస్తున్న స్వర్ణలత తెలుగు ఉపాధ్యాయులు మాసగిరి శ్రీనివాస్, ఎండీఎం, పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయులు హెచ్‌ఎం ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

సీతారామస్వామి ఆలయ వార్షికోత్సవం



విశేషాలంకరణలో శ్రీసీతారామస్వామి

భీమడోలు : గుండుగొలనులో శ్రీసీతారామస్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ కొండ గంగరాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పూజారి సుధీరాచార్యులు బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత స్వామివారిని విశేషంగా అలంకరించి ముస్తాబు చేసారు. స్వామివారికి శ్రీహనుమత్ లక్ష్మణ సమేత శ్రీసీతారామస్వామి వారికి పంచామృత నవరస సహిత అష్టకలశాభిషేకాల పూజలు చేశారు. వివిధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తులసి దళ సహస్రనామార్చన జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు.

ఎమ్మెల్యేకు సత్కారం



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

దెందులూరు : స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు జెడ్పీ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించడంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని దుశ్శాలువాతో సత్కరించారు.

పరామర్శ

ఉంగుటూరు: చేబ్రోలు గ్రామ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కల్లపల్లి రాంపండు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఏలూరు చైత్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వాసుబాబు ఏలూరు వెళ్లి అతడిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత వైద్యులతో మాట్లాడారు. ఆయన వెంట సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, కరణం బుజ్జి, ఎ.రాజు ఉన్నారు.

యోహోషువాకు సత్కారం



యోహోషువాను సత్కరిస్తున్న దృశ్యం

దెందులూరు : గోపన్నపాలెం గ్రామ కార్యదర్శి యోహోషువా పంచాయతీలో అందరి మన్ననలను పొందే విధంగా సేవలందించారని గ్రామ సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ అన్నారు. గోపన్నపాలెం పంచాయతీ నుంచి అత్తిలి మండలానికి బదిలీ అయిన సందర్భంగా గురువారం పంచాయతీ కార్యవర్గం యోహోషువాను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందచేశారు. మండల ఈఓఆర్‌డీగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తిరుపతిస్వామికి స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఈఓఆర్‌డీగా పనిచేసిన కుమార్‌ను సత్కరించారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



గుండుగొలనులో ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు : స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. మేజర్ పంచాయతీ గుండుగొలను సంతమార్కెట్ వద్ద గురువారం జలజీవన్ మిషన్‌లో నిధులు రూ.85 లక్షలతో నిర్మించనున్న 1.5 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు, 10 లక్షల లీటర్ల కెపాసిటీ గల మైక్రో ఫిల్టర్, కొత్త పైపులైన్ల నిర్మాణ పనులకు ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుతో కలిసి ఆయన గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కోట శ్రీధర్ మాట్లాడుతూ కొల్లేరు గ్రామాలకు ముఖ ద్వారమైన గుండుగొలనులోని ప్రజల దాహార్తి తీర్చేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నాయన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ప్రతిపక్షాలు గుర్తుంచుకోవాలన్నారు. టీడీపీ పాలనకు, వైఎస్సార్ సీపీ పాలనకు తేడాను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ టీడీపీ పాలనలో ప్రజలు మంచినీటి కష్టాలను ఎదుర్కొన్నారన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో జనాభాకు సరిపడేంత నీటిని కూడా ఇవ్వలేని దుస్థితిలో పాలించారన్నారు. అయితే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో గుండుగొలను గ్రామంలోని జగనన్న కాలనీకి భూసేకరణ, మెరక చేసి వెయ్యి మందికి పైగా ఇండ్ల స్థలాలందించడంతో ఇప్పటికే 70 శాతం లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకున్నారన్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణం, జలజీవన్ నిధులు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో ఒక్క గుండుగొలను పంచాయతీలోనే రూ.50 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూర్మా లక్ష్మీరాజ్‌కుమార్, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువూరి సత్యనారాయణ, ఎంపీపీ కనమాల రామయ్య, వైస్ ఎంపీపీ డోకల వాసంతి, ఏఈ రామరావు, మండల సాగు సలహా సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, నాయకులు నంద్యాల సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఆగడాల లంక సర్పంచ్ భలే రాంబాబు, లక్ష్మీపురం సర్పంచ్ దండు శ్రీనివాసవర్మ, ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి, జిల్లా వర్క్స్‌బోర్డు సభ్యుడు జహీర్, ఎంపీటీసీలు నత్తా నాగిని, నాగనబోయిన వెంకటేశ్వర్లు, చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్‌సింగ్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి సన్నిధిలో...



స్వామికి పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

పెదపాడు : అప్పనవీడులోని అభయాంజనేయస్వామిని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాదరావు దంపతులు గురువారం దర్శించుకున్నారు. స్వామివారికి తమలపాకులతోను, సింధూరంతోను అర్చనలు చేశారు. తొలుత వారికి ఆలయ చైర్మన్ నెర్సు భూషణం, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ సాదరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి భారీ ర్యాలీగా...



ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, చిత్రంలో జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు

పెదపాడు : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు ప్రమాణ స్వీకారానికి సత్యవోలు గ్రామం నుంచి నాయుడుగూడెం, పెదపాడు మీదుగా ఏలూరుకు భారీ ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. ఈ ర్యాలీలో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత సత్యవోలులోని విఘ్నేశ్వర స్వామి, శ్రీసీతారాముల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిమానులు పెద్ద సంఖ్యలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పెదపాడులో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, పద్మశ్రీప్రసాదరావు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి మన నియోజవర్గానికి చెందిన వ్యక్తికి రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. పద్మశ్రీ ప్రసాదరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు అప్పగించిన ఈ బాధ్యతకు శక్తివంచన లేకుండా న్యాయం చేస్తానని చెప్పారు. అనంతరం నాయకులంతా కలిసి ఏలూరుకు ర్యాలీగా వెళ్లారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చడంతో పండుగ వాతావరణ నెలకొంది. కార్యక్రమంలో నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపీచంద్ర దుర్గాప్రసాద్, నాయకులు ఎం కొండలరావు, కత్తుల రవికుమార్, గొట్టాపు నర్సింహరావు, జానంపేట బాబు, మేడికొండ కృష్ణారావు, దెందులూరు మండల కన్వీనర్ కామిరెడ్డి నాని, ముదుగురు సూర్యనారాయణ, కొత్తూరు సర్పంచ్ కడిమి పద్మావతి గోవిందరావు, కలపర్రు సర్పంచ్ వట్రపు విష్ణుతులసి కోటిరెడ్డి, పాతముప్పర్రు సర్పంచ్ మెడబలిమి స్వరూపరాణి సంతోషకుమార్, ఘంటసాల మోషే, మాజీ సర్పంచ్ దాసరి కనక సింహాచలం, సీనియర్ నాయకుడు గారపాటి భాస్కరరావు, కోట గోవర్ధన్, కొత్తూరు విమలారావు, సాధం కిశోర్, గుణుపూరు మహేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

పెదవేగి : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. విజిలెన్స్ డిప్యూటీ తహసీల్దార్ ప్రమోద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లింగపాలెం మండలం యడవల్లి నుంచి కాకినాడ పోర్ట్‌కు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న సమాచారంతో పెదవేగి మండలం జానంపేట వద్ద నిఘా నిర్వహించగా చిల్లిముంత వీర్రాజు, విజయ్‌బాబు 45 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డారని, వీరిని పెదవేగి పోలీసులకు అప్పగించినట్లు డీటీ తెలిపారు. ఈ నిఘాలో జానంపేట వీఆర్‌ఓ దేవరపల్లి శ్రీనివాసరావు, విజిలెన్స్ ఎస్సై నాగరాజు, రైటర్ వాసులు పాల్గొన్నారు.

కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

భీమడోలు : పూళ్లలో గురువారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన ఐవీ ప్రసాద్ కంటి వైద్య ఆసుపత్రి నిపుణులు ఎస్‌కే అక్బర్, డి.వహీద్ రహ్మాన్, విజన్ కోఆర్డినేటర్ ఎస్.అర్జున్‌కుమార్ రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. కళ్లజోళ్లు అందించారు. అవసరమైనవారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలల కొకసారి కంటి వైద్య పరీక్షలు చేయించుకొని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి



శ్రీరామవరంలో జగనన్న కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు : నియోజకవర్గంలో జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం కావాలని నిర్దిష్ట సమయానికి లక్ష్యాలు సాధించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం శ్రీరామవరంలో వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ కామిరెడ్డి నాని ఆధ్వర్యంలో జగనన్న ఇళ్ల కాలనీలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, విద్యుత్ స్తంభాలు, కుళాయిల వంటి మౌలిక వసతుల కల్పనలో అన్ని శాఖల అధికారుల సహకారం ఎలా ఉందని ప్రశ్నించారు. సంతృప్తిగా ఉందని లబ్ధిదారులు సమాధానమిచ్చారు. మెటీరియల్ సరఫరాలో ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని, అలాగే లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. తొలుత జగనన్న కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యేకు పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినేని శ్రీనివాసరావు, కొత్తపల్లి రాఘవులు, కొత్తపల్లి బాబి, వార్డు మెంబర్లు, వలంటీర్లు, స్వాగతం పలికారు.

వలంటీర్లు.. సేవా వారధులు



గుండుగొలనులో వలంటీర్లను సత్కరిస్తున్న దృశ్యం

భీమడోలు : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించంలో కీలక పాత్ర పోషిస్తున్న వలంటీర్లు సేవా వారధులని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య అన్నారు. గుండుగొలనులో గురువారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు ప్రశంసాపత్రాలను అందించి దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కూర్మా లక్ష్మీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ కనమాల రామయ్య, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువూరి సత్యనారాయణరాజు, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రిక సచివాలయ వ్యవస్థ అని, వాటిలో సేవానిరతితో సేవలందిస్తున్న వలంటీర్ల సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ డోకల వాసంతి, వైస్ మండల సాగు సలహా సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి, ఎంపీటీసీలు నాగన బోయిన వెంకటేశ్వరమ్మ, నత్తా నాగిని, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జహీర్, వార్డు సభ్యుడు గొటికల మురళీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

43 మద్యం బాటిల్స్ స్వాధీనం

ఉంగుటూరు : ఉంగుటూరు సెంటర్లో సూర్య కూల్ డ్రింక్స్ షాపులో మద్యం విక్రయిస్తున్న మానేపల్లి సత్యనారాయణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై స్వామి తెలిపారు. గురువారం అతని వద్ద నుంచి 43 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. అతనిపై ప్రొహిబిషన్, ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు స్వామి వివరించారు.

అత్యంత వేగంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు

- 7 హైస్కూళ్లలో రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులతో పోస్టుల భర్తీ
- నేడు స్కూల్ అసిస్టెంట్‌లకు జాయినింగ్ ఆర్డర్లు
- తొలిసారి అన్ని కేడర్లలో నూరుశాతం పోస్టుల భర్తీకి ఏర్పాట్లు



అడవికొలను జెడ్పీస్కూల్ హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన కె. రాంబాబు

నిడమర్రు : కొత్త విద్యాసంవత్సరం 2023–24 ప్రారంభంకు ముందే వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వేగంగా అమలవుతోంది. ఉపాధ్యాయులు బదీలు–2023 మార్గదర్శకాలు, షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్‌లో పారదర్శకంగా సాగుతోంది. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ఉపాధ్యాయులు బదిలీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకూ మండలంలోని 7 ఉన్నత పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులు లేకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడేవారు. గురువారంతో ఆసమస్య పరిష్కారమైంది. అలాగే అన్ని జెడ్పీ, మండల పరిషత్ స్కూళ్లలో స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులు ఖాళీల బదిలీలు పదోన్నతులతో భర్తీ చేసేలా జిల్లా విద్యాశాఖ చర్యలు తీసుకుంది. ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత రోజే పోస్టింగ్ ఆర్డర్స్ రావడం విద్యాశాఖ చరిత్రలోనే ప్రథమం అని ఉపాధ్యాయ వర్గాలు చెబుతున్నాయి. జెడ్పీస్కూళ్లలో ప్రస్తుతం తెలుగు, హిందీ స్కూల్ అసిస్టెంట్ పోస్టుల ఖాళీల మినహా మిగిలిన సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకున్న వారందరికి గురువారం రాత్రికి జాయినింగ్ ఆర్డర్లు వస్తాయని వారంత శుక్రవారం ఉదయం ఆయా స్కూళ్లలో బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుందని ఎంఈవో పుచ్చల శేషు తెలిపారు. ఎస్జీటీలకు శుక్రవారం రాత్రి జాయినింగ్ ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందన్నారు. మొత్తం మీద ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మండలంలోని అన్ని పాఠశాలల్లో నూరుశాతం ఖాళీలు భర్తీ అవుతాయని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పునః ప్రారంభంచే సమయానికి అంటే ఈనెల 12న విద్యార్థులకు నూరుశాతం ఉపాధ్యాయులు అందుబాటులోకి రానున్నారు.

7 జెడ్పీస్కూళ్లలో రెగ్యులర్ హెచ్‌ఎంలు

మండలంలోని 7 జెడ్పీ హైస్కూళ్లలో రెగ్యులర్ హెచ్‌ఎంల పోస్టులను భర్తీ చేశారు. వీరిలో ముగ్గురు స్కూల్ అసిస్టెంట్‌లు పదోన్నతిపై హెచ్‌ఎంలుగా బాధ్యతలు స్వీకరించారు. అడవికొలను జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా కె.రాంబాబు, చానమిల్లి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా వై శేషగిరిరావు, పెదనింద్రకొలను జెడ్పీస్కూల్ హెచ్‌ఎంగా పీవీ సత్యనారాయణ, తోకలపల్లి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా తోట సింహాద్రి అప్పారావు, బావాయిపాలెం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కె.హరినాథ్, నిడమర్రు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా టి.రాజేశ్వరి గురువారం బాధ్యతలు స్వీకరించారు. పత్తేపురం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా టీవీ రామకృష్ణ కొనసాగుతున్నారు. వీరందరినీ ఆయా స్కూల్ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

గణపవరం: గణపవరం మండలంలోని ఉన్నత పాఠశాలలకు కొత్తగా నియమితులైన ప్రధానోపాధ్యాయులు గురువారం బాధ్యతలు స్వీకరించినట్లు ఎంఈవో పుచ్చల శేషు తెలిపారు. గణపవరం బాలుర హైస్కూలు హెచ్‌ఎంగా ఎంవీఎస్ఎన్ మూర్తి, గణపవరం బాలికల హైస్కూల్ హెచ్‌ఎంగా బాల భాస్కర్, కాశిపాడు హెచ్‌ఎంగా ఏఎస్‌వీ ప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతన హెచ్‌ఎంలు విద్యా ప్రమాణాల పెంపునకు, నాడునేడు పనుల వేగవంతానికి కృషి చేయాలని ఎంఈవో కోరారు.

అప్పనవీడు హెచ్‌ఎంగా తోట పుష్పావతి



అప్పనవీడు హెచ్‌ఎం తోట పుష్పావతి

పెదపాడు : అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా తోట పుష్పావతి నియమితులయ్యారు. ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా భీమడోలు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమెను అప్పనవీడుకు బదిలీ చేశారు. ఈమేరకు తోట పుష్పావతి, గురువారం అప్పవీడు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు విశ్రాంత ఎంఈఓ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, కృష్ణా జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి దారపురెడ్డి భాస్కరరావు పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



సూరప్పగూడెంలో ప్రభుత్వ పథకాలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు : పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సూరప్పగూడెం గ్రామంలో 164వ రోజు గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత పార్టీ శ్రేణులు వాసన్నకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వాసుబాబు ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ఆ కుటుంబానికి ఏ మేరకు లబ్ధి చేకూరిందో వివరాలు వెల్లడిస్తూ వారికి బుక్‌లెట్ అందించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేట్టని విధంగా అన్ని శాఖల అధికారులతో కలిసి ఇంటింటికీ వచ్చి ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవడం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెజ్జు బాలాజీ, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు గోలి సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, సర్పంచులు దాయం సుజాత ప్రసాద్, ఏవూరి భానుదీపిక రాంబాబు, గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, వడ్డీ కార్పొరేషన్ డైరెక్టర్ భలే నాగలక్ష్మి, ఉపసర్పంచ్ పంతుల గణేష్, ఎంపీటీసీ అంబటి దేవీ నాగేంద్ర ప్రసాద్, దాసరి విజయభాను, ఏఎంసీ వైస్‌చైర్మన్ పులిచర్ల వెంకట కృష్ణారావు, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, సూరప్పగూడెం, పాతూరు, అంబర్‌పేట, భీమడోలు గ్రామ పార్టీ అధ్యక్షులు వెజ్జు అన్నవరం, దాసరి నాగమల్లేశ్వరరావు, రామిశెట్టి శ్రీను, మద్దాల అప్పారావు, మండల సాగు సలహా సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి



గణపవరం మండల కార్యాలయంలో మాట్లాడుతున్న ఆర్‌డీవో దాసిరాజు

గణపవరం: మండలంలో జగనన్న కాలనీలు, ప్రైవేటు స్థలాలలో మంజూరైన గృహాల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవాలని, నిర్మాణంలో జాప్యం సహించమని భీమవరం ఆర్‌డివో దాసిరాజు అన్నారు. గురువారం గణపవరం మండలపరిషత్ కార్యాలయంలో మండలంలోని 25 గ్రామాలలో మంజూరైన గృహాల నిర్మాణంపై ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, హౌసింగ్ అధికారులతో గృహ నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. మండలంలో 1721 గృహాలను వైఎస్సార్ జగనన్న కాలనీలు, ప్రైవేటు స్థలాలలో నిర్మించడానికి మంజూరు చేయగా 1167 ఇళ్లు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని హౌసింగ్ అధికారులు తెలియచేశారు. మరో 554 గృహాల నిర్మాణం ప్రారంభించవలసి ఉందన్నారు. దీనిపై ఆర్‌డివో మాట్లాడుతూ ఆయా గ్రామాలలో అధికారులు ఇళ్లనిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈనెలాఖరుకు అన్ని ఇళ్లనిర్మాణం ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మండల హౌసింగ్ డీఈ ప్రసాద్, తహసీల్దార్ పమ్మి లక్ష్మి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరనాథ్‌రాజు, పంచాయతీ రాజ్‌ఏఈ శ్రీనివాసకుమార్, ఏపీఎం రాజేష్, మండల పరిషత్ ఏవో శ్రీరంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నిడమర్రులో గడపగడపకు మన ప్రభుత్వం

నిడమర్రు : నిడమర్రులో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం (165వ రోజు) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు హాజరవుతారని, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సత్యకుమార్ కోరారు.

నేడు గాలాయగూడెంలో...

దెందులూరు : గాలాయగూడెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని తెలిపారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తారన్నారు.

దోమలతోనే వ్యాధుల వ్యాప్తి

గణపవరం: అన్ని వ్యాధులకు మూలం దోమలేనని, దోమల నివారణతో వ్యాధులకు దూరంగా, ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చునని తాడేపల్లిగూడెం డివిజన్ మలేరియా అధికారి వైవీ లక్ష్మణరావు అన్నారు. గురువారం ఆయన వైద్యసిబ్బందితో కలిసి గణపవరం మండలం ముప్పర్తిపాడు గ్రామంలో మలేరియా వ్యాధిపై అవగాహన, దోమల వ్యాప్తి, నివారణ, దోమలనుంచి రక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటించాలని, ఇళ్ల పరిసరాలలో మురుగునీరు లేకుండా చూసుకోవాలన్నారు.